# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

మంగళవారం 23 జనవరి 2024


## ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో విజేతలకు ట్రోఫీ



వీరబల్లి, జనవరి 22, ప్రభాత వార్త :

మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలోని సభా భవన్‌లో ఎంపీపీ గాలివీటి రాజేంద్ర నాథరెడ్డి అధ్యక్షతన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో మండల స్థాయిలో విజేతగా నిలిచి నియోజక వర్గంకు ఎన్నికైన క్రీడాకారులకు మండలం తరపున ట్రోఫీలు అందిం చారు. ఈ సందర్భంగా ఎంపీపీ రాజేంద్రనాథరెడ్డి, ఎంపీడిఓ మల్లిశ్వరిలు మాట్లాడుతూ క్రీడల పట్ల జగనన్నకు ఎంత మక్కువ ఉన్నదో తెలుస్తుందన్నారు. ప్రజలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే అన్ని విధాలుగా బాగుంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకుడు సుబ్బరామరాజు, చిన్నస్వామి, ఆంజినేయులు, ఎపిఎం, పీడీలు మండల సిబ్బంది, మండలంలోని క్రీడాకారులు పాల్గొన్నారు.

## రా... కదలి రా ! జెండాలను ఆవిష్కరించిన రాముడు

రాయచోటి, జనవరి 22, ప్రభాత వార్త :



అన్నమయ్య జిల్లా పీలేరులో ఈనెల 27వ తేదీన జరిగే రా...కదలిరా...! తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయు డు బహిరంగ సభ సందర్భంగా రాయచోటి నియోజక వర్గం తెలుగు దేశం పార్టీ యువ నాయకుడు మండిపల్లి రాం ప్రసాద్‌రెడ్డి సోమవారం జెండాలు ఆవిష్కరించారు. తన అనుచరరుల తో పీలేరు వెళ్లేందుకు వాహనాలకు జెండాలు కట్టేందుకు ఏర్పాటు చేశారు. తెలుగుదేశం పార్టీ నాయ కులకు, కార్యకర్త లకు భోజనాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్య కర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు భారీగా పాల్గొనాలని ఆయన కోరారు.

# గండి ఆలయ అభివృద్ధికి ప్రత్యేక కృషి

### ఎంపి వైఎస్ అవినాష్ రెడ్డి

### అత్యంత వైభవంగా నూతన పాలకమండలి సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం





వేంపల్లి/గండిక్షేత్రం జనవరి 22, ప్రభాతవార్త

జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం గండి వీరాంజనేయ స్వామి దేవస్థానం అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రత్యేక కృషి చేస్తున్నారని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. సోమవారం గండి వీరాంజనేయస్వామి దేవస్థానం నూతన పాలక మండలి సభ్యులు, చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి హాజరై తిలకించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ గండి దేవస్థానం అభివృద్ధి కోసం రూ.14కోట్లు మంజూరు చేశారన్నారు. ఎన్నో దశాబ్దాల కాలం నాటి భక్తుల ఆకాంక్ష మేరకు నిత్యాన్నదాన పథకాన్ని గండిక్షేత్రంలో ప్రారంభించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గండి దేవస్థానం అభివృద్ధికి కట్టుబడి ఉంటుందని, దర్శనానికి వచ్చే భక్తులకు వసతి సౌకర్యాలను మెరుగు పరిచేందుకు టూరిజం డెవలప్‌మెంట్ చేస్తామన్నారు. నూతనంగా ఎన్నికైన పాలక మండలి సభ్యులు బాధ్యతగా పనిచేసి ఆలయ అభివృద్ధికి తోడ్పా టు అందించాలని సూచించారు. వైకాపా తరుపున ఎంపి వైఎస్ అవి నాష్‌రెడ్డి రూ.18 లక్షలు నిత్యాన్నదాన పథకానికి అందజేశారు. కార్యక్రమంలో చక్రాయపేట వైకాపా ఇంఛార్జి వైఎస్ కొండారెడ్డి, వేంపల్లె జడ్పీటీసీ ఎమ్.రవి కుమార్ రెడ్డి, మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, జేసిఎస్ కన్వీనర్ ఆర్.శ్రీనివాసులు, ఎంపిపి ఎన్.లక్ష్మిగాయత్రీ గండి దేవస్థానం ఇఓ ముకుందరెడ్డి, పాలకు మండలి చైర్మన్ కావలి క్రిష్ణతేజ, సభ్యులు బి.చక్రపాణిరెడ్డి, చైర్మన్, ఆయా కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, సీఐ గోవిందరెడ్డి, ఎస్సై రంగరావు, బలిజ సంఘం నాయకులు, వైకాపా శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### కడప, అన్నమయ్య జిల్లాల్లో

# మహిళా ఓటర్లదే పైచేయి

రాజంపేట అర్బన్, జనవరి 22 ప్రభాతవార్త



(ఫైల్ ఫోటో)

త్వరలో జరగనున్న సార్వత్రి ఎన్నికల్లో మరోసారి మహిళా ఓటర్లు కీలకం కానున్నారు. కడప, అన్నమయ్య జిల్లాల్లో అన్ని నియోజకవర్గాల్లో మహిళలే అధికంగా నమోదు అయ్యారు. సోమవారం కడప, అన్నమయ్య జిల్లాల కలెక్టర్‌లు ప్రకటించిన ఓటరు జాబితాలో మహిళా ఓటర్ల ఆదిపత్యం కనిపించింది. అన్నమయ్య జిల్లాలో పెద్ద నియోజకవర్గం మదనపల్లె కాగా చిన్న నియోజకవర్గం రెల్వేకోడూరు. కడప జిల్లాలో పెద్ద నియోజకవర్గం జిల్లా కేంద్రమైన కడప కాగా చిన్న నియోజకవర్గం కమలాపురం. ఇకపోతే కడపజిల్లాలో ట్రాన్స్‌జెండర్లు 224 మంది కాగా అన్నమయ్య జిల్లాలో 136 మంది ఉన్నారు. ఈ మేరకు తుది జాబితాను ఆయా జిల్లాల ఎన్నికల అధికారులు ప్రకటించారు. అంతేగాకుండా అన్ని పోలింగ్ కేంద్రాల బిఎల్‌ఓలకు ఓటరు జాబితాలను అందజేశారు. ప్రతి బిఎల్‌ఓ వద్ద ఓటరు జాబితాను తనిఖీ చేసుకునేందుకు అవకాశం కల్పించారు.

### నియోజకవర్గాలవారిగా ఓటర్ల వివరాలు ఇలా ఉన్నాయి

**కడప జిల్లాలో ఓటర్లు**

| నియోజకవర్గం పేరు | పురుషులు, | స్త్రీలు | మొత్తం |
|---|---|---|---|
| బద్వేల్ ఎస్‌సి | 1,08,673 | 1,09,089 | 2,17,769 |
| కడప | 1,33,890 | 1,40,248, | 2,74,226 |
| పులివెందుల | 1,10,829 | 1,16,605 | 2,27,453 |
| కమలాపురం | 98,037 | 1,02,151 | 2,00,222 |
| జమ్మలమడుగు | 1,17,067 | 1,23,751 | 2,40,835 |
| ప్రొద్దుటూరు | 1,19,680 | 1,26,995 | 2,46,726 |
| మైదుకూరు | 1,02,932 | 1,06,338 | 2,09,278 |


**అన్నమయ్య జిల్లాలో ఓటర్లు**

| నియోజకవర్గం పేరు | పురుషులు, | స్త్రీలు | మొత్తం |
|---|---|---|---|
| రాజంపేట | 1,15,594 | 1,21,424 | 2,37,028 |
| రైల్వేకోడూరు (ఎస్‌సి) | 99,351 | 1,02,176 | 20,15,044 |
| రాయచోటి | 1,23,836 | 1,26,512 | 2,50,374 |
| తంబళ్లపల్లె | 1,09219 | 1,12,418 | 2,21,647 |
| పీలేరు | 1,14,022 | 1,18,397 | 2, 32,435 |
| మదనపల్లె | 1,27,324 | 1,32,388 | 2,59,780 |

# 129 మంది అంగన్వాడీలు, 21 మంది ఆయాలు తొలగింపు

### ఐసిడిఎస్ ఇన్‌చార్జి, ప్రాజెక్ట్ డైరెక్టర్ శశికళ వెల్లడి

రాయచోటి, జనవరి 22, ప్రభాత వార్త :



అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా సోమవారం సమ్మెలో పాల్గొన్న 129 మంది అంగన్వాడీలను 21 మంది ఆయాలను విధుల నుంచి తొలగించినట్లు ఐసిడిఎస్ ఇన్‌చార్జి, ప్రాజెక్టు డైరెక్టర్ డి. శశికళ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 2275 మంది అంగన్వాడీలు, 1795 మంది ఆయాలు ఉండగా, ప్రస్తుతం సమ్మెలో 2207 మంది వర్కర్లు, ఆయాలు ఉన్నట్లు ఆమె తెలిపారు. సోమవారం 545 మంది అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు 407 మంది విధుల్లో చేరినట్లు ఆమె తెలిపారు. విధులకు హాజరు కాని 1662 మంది అంగన్వాడీలను 1381 మంది ఆయాలను ఉద్యోగాల నుండి తొలగించుటకు రంగం సిద్ధం చేసినట్లు ఆమె తెలిపారు. విధులకు హాజరు అవ్వాలనుకొంటున్న వారిని తీసుకుంటామని ఆమె తెలిపారు.

# అన్నమయ్య జిల్లాలో ఓటర్ల తుది జాబితా ప్రచురణ

- పారదర్శకంగా తుది ఓటర్ల జాబితాను రూపకల్పన
- జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్



రాయచోటి, జనవరి 22, ప్రభాత వార్త :

రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశానుసారం అన్నమయ్య జిల్లాలో 14,02,808 మంది ఓటర్లతో నేడు తుది జాబితాను ప్రచురించడం జరిగిందని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ రాజకీయ ప్రతినిధులకు తెలిపారు. సోమవారం రాయచోటి కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడు తూ ఓటరు జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ 2024 ప్రక్రియలో భాగంగా మొత్తం 14,02,808 మందితో పారదర్శకంగా తుది ఓటర్ల జాబితా రూపొం దించడం జరిగిందన్నారు. ఇందులో పురుష ఓటర్లు 6,89,346మంది, మహిళా ఓటర్లు 7,13,326 మంది, థర్డ్ జెండర్ 136 మంది ఉన్నట్లు పేర్కొన్నారు. వీటితో పాటు సర్వీస్ ఓటర్లు 1287 మంది ఉన్నారని, ఇందులో పురుషులు 1263, మహిళలు 24 మంది ఉన్నట్లు చెప్పారు. ప్రస్తుతం తుది జాబితాను చాలా పారదర్శకంగా ఎలాంటి తప్పులు లేకుండా రూపొందించడం జరిగింది. జిల్లాలోని నియోజకవర్గాల ఓటరు నమోదు అధికారి, సహాయ ఓటరు నమోదు అధికారి కార్యాలయంలో పోలింగ్ కేంద్రం నందు ప్రచురించడమైన దన్నారు. ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఫారం7,8లలో, కొత్త ఓటర్లు ఫారం 6లో దర ఖాస్తు సమర్పించవచ్చునని రాజకీయ పార్టీలకు జెసి తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్‌ఓ సత్యనారాయణ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రామాలయానికి భూమి పూజ

### ఎమ్మెల్యే మేడా, జడ్‌పి చైర్మన్ ఆకేపాటి, ఎంపిపి రాజంద్రనాథ్

వీరబల్లి, జనవరి 22, ప్రభాత వార్త :



మండలంలోని తాటిగుంటపల్లి పంచాయతీలోని షికారుపాలెంలో ఎమ్మెల్యే మేడా వెంకటమల్లిఖార్జునరెడ్డి, జడ్పీచైర్మన్ ఆకేపాటి అమర్‌నాథరెడ్డిలు వీరబల్లి మండల ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ్‌రెడ్డితో కలిసి నాయునివారిపల్లి, షికారు పాలెంలలో రామాలయంకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో ఈరోజు నిలిచిపోతుందన్నారు. ఎన్నో సంవత్స రాలుగా ఎదురుచూసిన రామాలయం నేడు రాముని ప్రాణ ప్రతిష్టతో భారతదేశం కల నెరవేరిందన్నారు. ఈ రెండు గ్రామాలలో రామాలయానికి భూమిపూజ చేయడం చాలా సంతోషించదగ్గ విషయం అన్నారు. కార్యక్రమంలో తాగి గుంట పల్లి సర్పంచ్ గోపిరెడ్డి, ఎంపీటీసీ పురుషోత్తంరెడ్డి, గ్రామస్తులు, వైసీపీ నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఖైదీల జీవితాల్లో మార్పు రావాలి

### ఖైదీల పునశ్చరణ శిక్షణ కార్యక్రమంలో వైవీయూ వైస్ చాన్సలర్ చింతా సుధాకర్





కడప క్రైం, జనవరి 22, ప్రభాతవార్త

కడప నగరంలోని కేంద్ర కారాగారంలోని ఆడిటోరియంలో సోమవారం ఖైదీలకు పునశ్చరణ శిక్షణ (రిట్రియేట్-2024) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వైవీయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ చింతా సుధాకర్ మాట్లాడుతూ ఖైదీలు తమ జీవితాల్లో మార్పు రావాలని ఖైదీలకు దిశా నిర్దేశం చేశారు. ముందుగా కేంద్ర కారాగారం పర్యవేక్షణాధికారి ఎన్.హెచ్. ప్రకాష్ ముఖ్య అతిథి మరియు అధికారులకు స్వాగతం పలికారు. వైస్‌ఛాన్సలర్ చింత సుధాకర్ మాట్లాడుతూ జైళ్ల శాఖాధికారులు ఖైదీలందరినీ రక్షిస్తూ వారిని సంస్కరిస్తున్నారని, ఖైదీలు సంస్కరించడం ద్వారా సమాజాన్ని మారుస్తున్నారని మంచి సమాజం వలన దేశాభివృద్ధి జరుగుతుందని ఉపదేశించారు. ఖైదీల యొక్క శిక్షను కూడా శిక్షణగా మార్చి చాలా గొప్ప విషయంగా పేర్కొన్నారు. అలాగే వవైవీయూ దూర విద్యా విధానాన్ని ప్రవేశపెట్టామని సిబ్బంది, ఖైదీలు సదరు అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరం వైవీఊ అసోసియేషన్ ప్రొఫెసర్ గెస్ట్ లెక్చరర్ డా.డి.ఆర్.సతీష్‌బాబు ఖైదీల పునశ్చరణ శిక్షణ గురించి మాట్లాడారు. కేంద్ర కారాగారంలో రిట్రీట్‌కు వచ్చిన సిబ్బందిని 8 గ్రూపులుగా విభజించి వారికి 8 టాపిక్స్‌ను చర్చించడానికి ప్రతిపాదించారు. అనంతరం వారు ప్రతిపాదించిన విషయాలను చర్చించారు. ఈ కార్యక్రమంలో ప్రిసైడింగ్ ఆఫీసర్, కె.రాజేశ్వరరావు, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిసన్స్, కడప రేంజ్ వారు, ప్రకాష్, జవహర్ బాబు, ఉప పర్యవేక్షణాధికారి, జైలర్లు, డిప్యూటీ జైలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# రాజకీయ స్వార్థంతోనే జగన్‌పై షర్మిల విమర్శలు

### ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి

ప్రొద్దుటూరు, జనవరి 22, ప్రభాతవార్త



కేవలం రాజకీయ స్వార్థంతోనే వైసిపి ప్రభుత్వంపై, సీఎం జగన్‌పై విమర్శలు చేయడం బాధాకరమని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. సోమ వారం స్థానిక వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి నివాసంలో ఆయన విలేకరులతో మాట్లా డుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉనికే లేని కాంగ్రేస్ పార్టీకి తెలంగాణ రాజకీయాలలో ఉనికి కోల్పోయిన వైఎస్ షర్మిల అధ్యక్షురాలుగా నియమించడం హ్యాస్యాస్పదంగా ఉందన్నారు. ఏపీసిసి అధ్యక్షురాలిగా షర్మిల చేసిన విమర్శలపై ఘాటుగా స్పందించారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం పాలనలో అభివృద్ధి శూన్యమని విమర్శించడాన్ని ఆయన తప్పుపట్టారు. రాష్ట్రంలో పేదరిక నిర్మూళన కోసం రెండు లక్షల 50వేల కోట్లు ఎలాంటి రాజకీయ వివక్షత లంచ గొండితనం లేకుండా పారదర్శకతతో నేరుగా ప్రజల ఖాతాలలో నగదు జమం చేసిన సంగతి తెలియదా అని ప్రశ్నించారు. నాడునేడు ద్వారా విద్యావిధానంలో సమూలమైన మార్పులు అభివృద్ధి కాదా అని నిలదీశారు. మహిళల ఆర్థిక స్వావలంబన దిశగా స్వయం సహాయ సంఘాల రుణాలను మాఫీ చేసిన సంగతి తెలియదా అని ప్రశ్నించారు. ప్రతి గ్రామంలో సచివాలయాలు, రైతుభరోసా కేంద్రం భవణాలు అభివృద్ధి కాదా అని ప్రశ్నించారు. ప్రాంతీయ పార్టీలకు అధికారమిస్తే అహంకారం పెరుగు తుందన్న వ్యాఖ్యలను ఆయన కొట్టి పారేశారు. ప్రాంతీయ నేతలకే రాష్ట్రంపై పూర్తి అవగాహణ కలిగి ఉంటుందని జాతీయ నేతలకు కాదన్నారు. బాణం కన్నా బాణం వదిలే వారితోనే శక్తి ఆధారపడి ఉంటుందన్నారు. కేవలం స్వార్థం రాజకీయ కాంక్షతోనే చేసి వ్యాఖ్యలే అని అభిప్రాయ పడ్డారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ముక్కలు చేసి ఏపీ ప్రజల గుండెల్లో గాయం చేసిన కాంగ్రేస్ పార్టీ రాష్ట్రంలో ఉనికి కోల్పోయిందని పేర్కొన్నారు. కేవలం సోనియాగాంధి కీలుబొమ్మగా షర్మిళ మిగిలిపోతుం దన్నారు. అలాంటి ఉనికి కోల్పోయిన పార్టీకి అధ్యక్షురాలు గా పెట్టిన జగన్‌ను గద్దెదించాలను కుంటే సాధ్యం కాదన్నారు. రాష్ట్రంలో జగన్ సుపరిపాలన వల్ల ప్రతి పేదవాని హృదయాలలో నిలిచిపోయారన్నారు. వైసిపి ప్రభుత్వాన్ని కాని, సీఎం జగన్‌ను విమర్శించే స్థాయి, అర్హత షర్మిలకు లేదని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కుటుంబానికి కీడు చేయడానికి కాంగ్రేస్ అధిష్టాణం చేసిన నేపథ్యంలో రాజశేఖర్‌రెడ్డి బిడ్డగా కాకుండా కాంగ్రేస్ పార్టీ అధ్యక్షురాలుగానే చూస్తామన్నారు. మీ అన్న జగన్ మోహన్ రెడ్డిని నాశనం చేసిన సంగతి గుర్తులేదా అని ప్రశ్నించారు. ఇప్పటినుండి సోనియమ్మ పెంపుడు కూతురుగానే భావిస్తామని ప్రతి విమర్శకు సరైన సమాధానాలు చెబుతామని పేర్కొన్నారు.


సీసీ రోడ్డుకు ఎమ్మెల్యే భూమి పూజ 2లో

ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన సీనియర్ సివిల్ జడ్జి 2లో

## అంగన్‌వాడీల అరెస్టు దుర్మార్గం

- కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు చెప్పలి పుల్లయ్య

కడప వైద్యవిభాగం, జనవరి 22, ప్రభాతవార్త




రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అంగన్ వాడీ వర్కర్లను అర్ధరాత్రి అరెస్టు చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు చెప్పలి పుల్లయ్య ఖండించారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడుతూ అంగన్ వాడీ వర్కర్లపై వైసీపీ ప్రభుత్వం వైఖరిని తీవ్రంగా దుయ్యబట్టారు. వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టాక్సీ యూనియన్ స్టేట్ కోఆర్డినేటర్ హబీబుల్లా, కమలాపురం అసెంబ్లీల అధ్యక్షుడు అశోక్‌రావు, షేక్ ఇమ్రాన్, రాజేష్, అనిల్, రోహిత్ పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాలు శ్రీరామమయం..

దువ్వూరు, జనవరి 22, ప్రభాతవార్త



అయోధ్యలో బాలరాముని విగ్రహ ప్రతిష్ట సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాలు శ్రీరాముని మయం అయ్యాయి. దువ్వూరు, సింగనపల్లె గ్రామాల్లో సోమవారం రామాలయాల్లో భజన కీర్తనలు, అభిషేకాలు, సాంస్కృతిక కార్య క్రమాలు నిర్వహించారు. దువ్వూరు రామాలయంలో సీతారాముల కల్యాణం నిర్వహించి భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందించారు. ప్రతి గ్రామంలో అయోధ్యలో విగ్రహ ప్రతిష్టతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదాన కార్య క్రమాలు ఘనంగా నిర్వహించారు.

## దుర్గా కాలనీలో ప్రత్యేక పూజలు

కడప వైద్యవిభాగం, జనవరి 22, ప్రభాతవార్త



కడప నగరంలోని విజయదుర్గా కాలనీలో పవిత్రమైన అయోధ్యలోని శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా విజయ దుర్గా కాలనీలో ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలు, అక్షింతలతో బ్రాహ్మణోత్తములచే ఆశీర్వచనాలు శ్రీరాముని నామ జపం భజనలతో కాలనీ వాసులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గోవిందు నాగరాజు, జయరాంరెడ్డి, సీఆర్ఐ పెద్ద సుబ్బ రాయుడు, ఆంజనేయులు, ఏసీ కొండారెడ్డి, సీఆర్ఐ సునీల్ జయంత్, రాధా కృష్ణ, వెంకట సుబ్బయ్య, రాజారెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

## మహిళపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

కడప వైద్యవిభాగం, జనవరి 22, ప్రభాతవార్త



కడప రైల్వేస్టేషన్ రోడ్డులో పాలెం రసింహులు సంబంధించిన పూర్వీకుల ఆస్తిని మోసపూరితమైన వీలునామా సృష్టించిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని మహిళలపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలని అఖిలపక్ష రాజకీయ పార్టీల నాయకులు సీపీఎం కడప జిల్లా సీనియర్ నాయకులు బి.నారాయణ, సీపీఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా నాయకులు డబ్ల్యూ రాము, బీఎస్పీ రాష్ట్ర నాయకులు శ్రీకృష్ణదేవరాయ హేతువాద సంఘం జిల్లా కార్యదర్శి సీఆర్‌వీ ప్రసాద్‌రావు తదితరులు డిమాండ్ చేశారు. బాధితులను వారు సోమవారం పరామర్శించారు.

## బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ

కడప వైద్యవిభాగం, జనవరి 22, ప్రభాతవార్త



పుట్లంపల్లె 15వ డివిజన్ ఇన్‌ఛార్జి నవనీశ్వర్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఆ ప్రాంతంలో బాబు స్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కడప నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి మాధవి, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని వచ్చే ఎన్నికల్లో తెదేపాను గెలిపించాలని చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను వివరించారు. కార్యక్రమంలో రాయుడు, రెడ్డయ్య యాదవ్, వేణుగోపాల్‌రెడ్డి, ఎం.శివ, తిరుమలేసు, జిలానీబాషా, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

## సౌత్ ఇండియా షాపింగ్ మాల్ లక్కీ బంపర్‌డ్రాలో ఇద్దరికి కార్లు

కడప వైద్యవిభాగం, జనవరి 22, ప్రభాతవార్త



జనవరి నెల నూతన సంవత్సరం సంక్రాంతి పండగల సంబరాల సందర్భంగా సౌత్ ఇండియా షాపింగ్ మాల్‌లో వారం వారం లక్కీ బంపర్‌డ్రాలు తతీయడం జరిగిందని షాపింగ్‌మాల్ మేనేజర్ కృష్ణారెడ్డి తెలిపారు. కొన్న వారికి లక్కీ బంపర్ డ్రాలను ఆదివారం రాత్రి కడప ఆర్డీవో మదుసూదన్‌రావు, ఎమ్మార్వో శివరాంరెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సుధాకర్‌బాబు, వెంకట శివారెడ్డికి కార్లు అందజేశారు. మేనేజర్ మాట్లాడుతూ కడప నగరంలోని సౌత్ ఇండియా షాపింగ్‌మాల్‌ను నగర ప్రజలు ఆదరించారన్నారు. గెలుపొందిన విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు. మరో 40 మందికి స్మార్ట్ టీవీలు, స్మార్ట్ వాచీలు, వెండి గ్లాసులు అందజేయడం జరిగిందన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని విజిట్ చేసిన సీనియర్ సివిల్ జడ్జి

కడప లీగల్, జనవరి 21, ప్రభాతవార్త

కడప నగరంలోని రిమ్స్ ఆసుపత్రిని సీనియర్ సివిల్ జడ్జీ బాబాఫకృద్దీన్ విజిట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన పరిస రాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో డా.ఎం. సర్వేశ్వర్‌రెడ్డి, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, రమాదేవి, భాస్కర్, సిబ్బంది పాల్గొన్నారు. వన్‌స్టాప్ సెంటర్‌ను (సఖి)ని విజిట్ చేసి మాట్లాడుతూ ఆపదలో ఉన్న మహిళలకు ఆపన్న హస్తం వన్‌స్టాఫ్ సెంటర్ అని అనేక సేవల గురించి వివరించారు. ఏమైనా సమ స్యలుంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో వన్‌స్టాఫ్‌సెంటర్ అడ్మినిస్ట్రేటీవ్ ఆఫీసర్ అశ్విని, సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు అవగాహన సదస్సు

రామాపురం, జనవరి 22, ప్రభాతవార్త

మండలంలోని రాచపల్లి పంచాయతీలోని రైతు భరోసా కేంద్రం వద్ద సోమవారం రైతులకు పశువుల వ్యాధుల పట్ల అవగాహన కల్పించేందుకు అన్నమయ్య జిల్లా పశుసంవర్ధకశాఖాధికారి గుణశేఖర్ పిళ్లై నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాచపల్లి పంచాయతీలోని గంగనేరు, పొలిమేర పల్లె గ్రామాల్లో ఆయన పర్యటించారు. గత కొన్ని రోజులుగా చనిపోతున్న ఆవుల యొక్క వ్యాధి నివారణ చర్యలు కాలానుగునంగా వచ్చే వ్యాధుల గురించి పశువుల యజమానులకు వివరించారు. కార్యక్రమంలో రాయచోటి ఉపసం చాలకులు మాల కొండయ్య, పశువైద్యాధికారి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలపై నిర్బంధాన్ని ఆపాలి

కడప ఎడ్యుకేషన్, జనవరి 22, ప్రభాతవార్త:




రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్‌పై నిర్బంధాన్ని విధిస్తూ అక్రమంగా అరెస్టు చేయడాన్ని ప్రగతిశీల విద్యార్థి సంఘం రాష్ట్ర కమిటీ తరుపున ఖండిస్తున్నట్లు రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 40 రోజులుగా తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని ధర్నా చేస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించే వరకు ఉద్యమం ఆగదన్నారు. కార్యక్రమంలో పీఎస్‌యూ, ఆర్‌వైఎఫ్ నాయకులు నరసింహుడు, భాస్కర్ పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం చేసిన ముక్కా రూపానందరెడ్డి

ఓబులవారిపల్లె, జనవరి 22, ప్రభాతవార్త



ఓబులవారిపల్లెలో ఓ ఆడపడుచు పెళ్లికి ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ అధినేత ముక్కా రూపానందరెడ్డి రూ.30 వేలు ఆర్థిక సహాయం చేశారు. మండలంలోని పెద్ద ఓరంపాడు పంచాయతీకి చెందిన గౌరీ సిద్దేశ్వర స్వామి ఆలయ అర్చకులు కణితి హరిబాబు పేరుకే అర్చకులు, కానీ కుటుంబ భారాన్ని ఒక్కడే మోస్తూ ఎంతో కష్టపడు తున్నారు. ఈ నేపథ్యంలో ఆయన కుమార్తె కణితి అర్చన వివాహ నిమిత్తం ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ తరుపున సహాయం అందజేశారు.

## క్రికెట్ జట్టుకు అభినందనల వెల్లువ

సంబేపల్లె, జనవరి 22, ప్రభాతవార్త:

ఆడుదాం ఆంధ్రా క్రీడలలో భాగంగా మండల స్థాయిలో జరిగిన క్రికెట్ పోటీలలో గెలుపొందిన ఎస్.సోమవరం జట్టు సభ్యులను టీడీపీ నాయకులు రాళ్లపల్లి వేణుగోపాల్ నాయుడు అభినందించారు. ఫైనల్ పోటీలలో దేవపట్ల, ఎస్.సోమవారం జట్లు తలపడగా విజజేతగా ఎస్.సోమవరం జట్టు నిలిచిన విషయం విదితమే. గెలుపొందిన క్రికెట్ సభ్యులను కెప్టెన్ రవికుమార్‌ను గ్రామస్థులు అభినందించారు.

## సీసీ రోడ్డుకు ఎమ్మెల్యే భూమిపూజ

ప్రొద్దుటూరు, జనవరి 22, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని 4వ వార్డు వైఎంఆర్ కాలనీ వద్ద 5లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణానికి సోమవారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి భూమిపూజ చేశారు. ఈ సంధర్భంగా నాలుగో వార్డ్ కౌన్సిలర్ వరికూటి ఓబుల్‌రెడ్డి మాట్లాడుతూ పట్టణంలో ప్రతిరోజు త్రాగునీటిని అందించే క్రమంలో పైప్‌లైన్ ఏర్పాటుకు రోడ్లను తొలగించిన కారణంగా ప్రజలు అసౌకర్యంగా గురౌతున్నారని ఎమ్మెల్యే రాచమల్లు సీసీ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టారన్నారు. ఎక్కడైతే సమస్యలు ఉంటాయో ఆ ప్రాంతాన్ని సందర్శించి ఎమ్మెల్యే రాచమల్లు తక్షణమే సమస్య పరిష్కరిస్తారన్నారు. కానీ మరోపక్క ప్రతిపక్ష టీడిపి నాయకులు జరగుతున్న అభివృద్ధిని పక్కనపెట్టి వైసిపి నాయకు లపై చేసే విమర్శలు పరాకాష్టకు చేరుకున్నాయన్నారు. టిడిపి నాయ కులు వ్యాఖ్యలపై ప్రజలు అసహ్యించుకుంటున్నారని తెలిపారు. ఎవరు ఎన్ని విమర్శలు చేసిన తాము అభివృద్ధి వైపే పయనిస్తామని ఎన్నికలలో ప్రజలే సరైన నాయ కున్ని ఎన్నుకుంటారని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ భీముని పల్లె లక్ష్మిదేవి నాగరాజు, 4వ వార్డు కౌన్సిలర్ వరికూటి ఓబుల్‌రెడ్డి, వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, రాయలసీమ పోలీస్ కంప్లైంట్ అథా రిటి మెంబర్ కాకర్ల నాగేశేశారెడ్డి, వైసిపి పట్టణ అధ్యక్షులు కామిశెట్టిబాబు, మాజీ కౌన్సిలర్ సౌరి సుభాష్‌రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ మార్తల ఓబుల్‌రెడ్డి, వైసిపి జిల్లా అధికార ప్రతినిధి పగిడాల దస్తగిరి, ఎమ్మార్పీ ఎస్ నాయకులు సుధాకర్ మాదిగ, వైసిపి నాయకులు రాయపురెడ్డి, మీగడ చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

## అక్రమ నగదుపై దాడులు చేయండి

ప్రొద్దుటూరు షరాబు వ్యాపారుల సంఘం డిమాండ్

ప్రొద్దుటూరు, జనవరి 22, ప్రభాతవార్త



రాష్ట్రంలో 2024 సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో అధికారులు ప్రజలకు పత్రికల ద్వారా సమాచారమిచ్చి అక్రమ నగదు రవాణాపై దాడులు నిర్వహించాలని ప్రొద్దుటూరు షరాబు వ్యాపారుల సంఘం విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రొద్దుటూరు షరాబు వ్యాపా రుల సంఘం కార్యాలయంలో అధ్యక్షులు కొప్పర్తి మధుసూధన్ విలేకరులతో మాట్లాడుతూ గతంలో ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయినప్పటి నుండి అధికారులు అక్రమ రవాణాపై తనిఖీలు చేసేవారని అన్నారు. కానీ ఎన్నికల నోటిఫికేషన్ రాకముందు నుండి తనిఖీలు చేసి సామాన్యులను, వ్యాపారులను ఇబ్బందులకు గురి చేయొద్దని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఒకవేళ ఎన్నికల కమీషన్ ముందుగానే తనిఖీలు నిర్వహించాలని ఆదేశిస్తే పత్రికల ద్వారా ప్రజలకు సమాచారం అందివ్వాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు ప్రతి నగదు రవాణాకు ఎలాంటి రసీదులు ఉండాలో ముందే తెలియజేస్తే ప్రజలు, వ్యాపారులు అప్ర మత్తంగా సంబంధింత రసీదులతో సిద్దంగా ఉండటానికి అవకాశం ఉందన్నారు. అధికారుల దాడులపై స్థానిక ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి దృష్టికి తీసుకువెల్లామని ఆయన తమకు సంఘీభావం తెలిపి అధికారులతో చర్చించా రన్నారు. ఈ దాడుల వెనుక ఎలాంటి రాజకీయ నాయకుల జోక్యం ఉండే అవకాశం లేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అక్రమ నగదు తనిఖీలు నిర్వహిస్తు న్నారని తెలిపారు. స్థానిక రాజకీయ పార్టీల నాయకులు సమస్యను రాజకీయంగా చూడక ప్రొద్దుటూరు వ్యాపార అభివృద్ధి దృష్టితో చూసి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ప్రొద్దుటూరు షరాబు వ్యాపారుల సంఘం కార్య దర్శి కేవి చలపతి, సహాయ కార్యదర్శి మహేష్‌కుమార్ పాల్గొన్నారు.

## బిజేపి కన్వీనర్ ఆధ్వర్యంలో భజన కార్యక్రమం

మైదుకూరు జనవరి 22, ప్రభాత వార్త

మైదుకూరు పట్టణ పరిసర ప్రాంతాలలో మైదుకూరు బిజేపి అసెంబ్లీ కన్వీనర్ మాచనూరు సుబ్బరాయుడు ఆధ్వర్యంలో పెద్దమ్మతల్లి గుడి,నంద్యాల రోడ్డు శ్రీరామ దేవాలయం, మాధవ రాయుడు దేవాలయం పరిసర దేవాలయాలల్లో అయోధ్యలో జరిగే శ్రీరాముల ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంను భక్తుల తిలకించుటకు వీలుగా టివి స్క్రీను ఏర్పాటు చెయడం, భజన కార్యక్రమం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది.ఈ సందర్భం గా మాచనూరు సుబ్బరాయుడును మండల బిజేపి అధ్యక్షులు రామక్రిష్ణను భక్తులు శాలువలు మరియు పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఖాజీపేట,జనవరి 22,ప్రభాతవార్త:అయోధ్యలో బాలరాముని విగ్రహ ప్రతిష్ఠను పురస్కరించుకొని మండలం పరిధిలోని పలు గ్రామాల్లోని రామాలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. బస్టాండ్ కూడలి నందు ఎల్ఈడి స్క్రీన్ ద్వారా బాల రాముని విగ్రవ ప్రాణ ప్రతిష్ఠ ను ప్రజలందరు వీక్షించేలా ఏర్పాటు చేయడంతో పాటు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఆర్య వైశ్యులు అమ్మవారిశాల నుండి బస్టాండ్ కూడలి వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. స్థానిక రామాలయం నుండి అగ్రహారం శివాలయం వరకు ఆర్యవైశ్యులు శ్రీరామ నామ జపంతో శివాలయం కు వెళ్లి అక్కడి నుండి పుష్పాలను రామాలయానికి తీసుకువచ్చారు. అనంతరం ఏడు గంటలకు పుష్పయాగ మహోత్సవం జరిపారు.బలిజ వీధిలోని రామాలయం నందు బిజేపి జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మీదేవి ఆధ్వర్యంలో ప్రసాదం పంపిణీ చేశారు.

## తొగట వీర క్షత్రియుల బైక్‌ర్యాలీ

ప్రొద్దుటూరు, జనవరి 22, ప్రభాతవార్త



అయోధ్య రామ మందిరంలో బాలరాముని విగ్రహ ప్రతిష్ఠాపన నేపథ్యంలో ప్రొద్దుటూరు తొగటవీర క్షత్రియ కళ్యాణమండపం కమిటీ ఆధ్వర్యంలో జైశ్రీరామ్ నినాదాలతో సోమవారం పట్టణ పురవీధుల గుండా బైక్‌ర్యాలీ నిర్వహించారు. ముందుగా తొగట వీర క్షత్రియ కళ్యాణమండపం నుండి జై శ్రీరామ్ నినాదాలు చేసుకుంటూ గాంధీరోడ్డు, టిబిరోడ్డు, శివాలయం కూడలి నుండి బొల్లవరం ఆంజనేయ స్వామి రైస్‌మిల్ రోడ్డు, గురవయ్య తోట రామేశ్వరం మోరీలు నుండి తిరిగి కళ్యాణమండపం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అల్పాహారంతో కార్యక్రమాన్ని ముగించారు. కార్యక్రమంలో అధ్యక్షులు బండారు రఘు రామయ్య, కార్యదర్శి వల్ల శేశయ్య, తొగటవీరక్షత్రియ సేవాసంఘం జిల్లా అధ్యక్షులు బండారు సూర్యనారాయణ, సభ్యులు అంజి, చౌడయ్య, మోత్కూరు సుబ్బయ్య, బాలరమణ, సివి రమణ, హరి, లక్ష్మీనారాయణ, జి.రామాంజి, ఎన్వీ రమణయ్య, కుమార్, శివశేఖర్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

ప్రొద్దుటూరు, జనవరి 22, ప్రభాతవార్త:



రాష్ట్రంలోని ప్రజల సంక్షేమం, అభివృద్ధి నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యం అని టిడిపి ఇంచార్జ్ జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని 22వ వార్డు ఎల్ఐసీ ఆఫీస్ గవిని సర్కిల్‌లో సోమవారం నిర్వహించిన బాబుష్యూరిటి భవిశ్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటిని సందర్శించి తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మినీ మేనిఫెస్టోలోని సంక్షేమపధకాలను ప్రజలకు వివరిస్తూ ఆయన కరపత్రాలు పంపిణి చేశారు. కార్యక్రమంలో 22వ వార్డు కౌన్సిలర్ వైఎస్ మహమ్మద్‌గౌస్, టిడిపి పట్టణ అధ్యక్షుడు జవీవుల్లా, ముజా యిద్దీన్, ఆరీఫ్, మైనుద్దీన్, అమిద్, గౌస్, ముస్తాక్, చాంద్‌బాష, అల్లాబకాష్, అనాయతుల్లా, మాబుహుస్సేన్, అన్సర్, ఫారూక్, రహంతుల్లా, మక్బూల్, వాసిం, నూర్ పఠాన్, షరీఫ్‌కవి, దస్తగిరయ్య, మూర్తి టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్ఈబి సీఐగా జయనాయుడు బాధ్యతలు స్వీకరణ

ముద్దనూరు, జనవరి 22, ప్రభాతవార్త



స్థానిక ఎస్ఈబి కార్యాలయా వరణంలో సోమవారం సీఐ జయనాయుడు బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న సీఐ చెన్నారెడ్డి కర్నూలు జిల్లా భాకరా పురం చెక్‌పోస్ట్‌కు బదిలి అయినట్లు పేర్కొన్నారు. సీఐ జయనాయుడు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కర్నూలు జిల్లా ఆత్మకూర్ ఎస్ఈబి సీఐగా విధులు నిర్వహిస్తు బదిలీపై వచ్చినట్లు వివరించారు. ఆయన మాట్లాడుతూ అక్రమ మధ్యం, మట్కా, అక్రమ ఇసుక రవాణా, జూదం అసాంఘీక కార్య క్రమాలు చేపడుతున్న వారిపై కఠిన చర్యలు తప్పవని సూచించారు.

## రామనామంతో మార్మోగిన ఊరువాడలు

ముద్దనూరు, జనవరి 22, ప్రభాతవార్త



జైశ్రీరామ్..జైశ్రీరామ్ అని రామనామంతో సోమవారం మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు పెద్దఎత్తున అయోధ్య శ్రీరామ జన్మభూమిలో శ్రీరామునికి విగ్రహ ప్రతిష్ట సంధర్భంగా ఊరు వాడలు రామచంద్రుని నామంతో మార్మోగాయి. స్థానిక ముద్దనూరులోని గొల్లవీధిలోని కోదండరామస్వామి ఆలయంలో శ్రీరామునికి ఉదయం ప్రత్యేక పూజా కార్యక్రమాలు అనంతరం పానకం, వడపప్పు, పంచామృతం, తీర్థప్రసాదాలను భక్తులకు పంచిన అనంతరం స్వామి వారికి ప్రత్యేకంగా కలశపూజ కార్యక్రమం నిర్వహించి పట్టణంలో సీతా రాముల విగ్రహాలను ఊరేగింపుగా ఆర్యవైశ్యుల సంఘం కోలాటం, భజనలతో భక్తులు కలశ ఉత్సవం నిర్వహించారు. మండల పరిధిలోని ప్రతి గ్రామంలో భక్తులందరు పండుగ వాతావరణంలో సీతారాముల విగ్రహాలను ఊరేగింపు చేశారు. కార్యక్రమంలో డిటి సుధీర్‌యాదవ్, వేణుగోపాల్‌రెడ్డి, ఆనంద్‌రెడ్డి, బాల కృష్ణ యాదవ్, సత్యం, వెంకటసుబ్బయ్య, కరెంటు రఘు, ఆలయ కమిటి సిబ్బంది భజన బృందం భక్తులు పాల్గొన్నారు.

## గ్రామగ్రామాన పండుగ

రాజుపాళెం,జనవరి22, ప్రభాతవార్త



మండల పరిదిలోని గ్రామ గ్రామాన సోమవారం శ్రీఅయోద్య రామ మం దిరం, శ్రీరామడివిగ్రహ ప్రతిష్టను పురష్కరించుకొని శ్రీరామ నామ స్మరణలతో గొప్ప పండుగను ప్రజలు ఎంతో వైభవంగా జరుపుకొన్నారు. పలుగ్రామాలలో శ్రీరామాలయాలలో భజనలు కీర్తనలు ఆలపించారు. కొర్రపాడు గ్రామంలో శ్రీకంబ గిరి స్వామి పూజారి రామయ్య ఆద్వర్యంలో శ్రీసీతారామలక్ష్మణ ఉత్సవ విగ్రహాలను గ్రామోత్సవం ఊరేగింపు నిర్వహించారు. ఈ ఉత్సవంలో మహిళలు, చిన్నారులు కోలాటం నిర్వహించారు. అయోధ్య రామమందిరం ప్రతిష్ట కార్య క్రమంను ప్రజలు ఎంతో భక్తి శ్రద్దలతో జరుపుకొన్నారు.

## అంగన్వాడీల అరెస్టు దుర్మార్గం : సిపిఎం

మైదుకూరు జనవరి 22, ప్రభాత వార్త

సోమవారం విజయవాడలో జరిగె జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో పాల్గొని కోటి సంతకాలు సేకరించిన పత్రములు జగనన్నకు అందజెస్తామనే ఉద్దేశ్యంతో అంగన్వాడీ కార్యకర్తలు బస్సులో బయలు దేరి విజయవాడ వెలుతూంటె పోలీసులు ఎక్కడి వారిని అక్కడ అడ్డుకోని అరెస్టులు చేసి రాత్రంతా స్టేషన్లో పెట్టడం దుర్మార్గమని సిపియం జిల్లా కార్యవర్గ సభ్యులు జి.శివకుమార్ అన్నారు. మైదుకూరు నుండి విజయవాడ వెళ్తూన్న 10మంది అంగన్వాడీ కార్యకర్తలను పోలీసులు మల్లేపల్లే దగ్గర రాత్రి 11గంటలకు అరెస్టు చేసి డియస్పి కార్యాలయంలో నిర్బందించి ఉదయం 10గంటలకు సంతకాలు తీసుకోని వదిలి పెట్టడం దుర్మార్గమన్నారు. సమస్యలు పరిష్కవలసిన ముఖ్యమంత్రి నోటీసులు ఇచ్చి మమ్ములను అడ్డుకోవడం మంచిది కాదన్నారు. కార్యక్రమంలో డివైయప్‌ఐ జిల్లా సహయ కార్యదర్శి అజయ్ కుమార్, రాజశేఖర్, నాయకులు రాయప్ప, ఒబయ్య, సుధాకర్ పాల్గోన్నారు.

## తంబళ్లపల్లెలో మాజీ ఎమ్మెల్యే లక్ష్మీదేవమ్మ పర్యటన

తంబళ్లపల్లె, జనవరి 22, ప్రభాతవార్త

తంబళ్లపల్లె మండలంలో మాజీ ఎమ్మెల్యే లక్ష్మీదేవమ్మ సోమవారం పలు పంచాయతీలలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా అయోధ్యలో శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా పలు రామాలయాల్లో జరిగే ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందారు. మండలంలోని ఆర్ఎన్.తాండా, జుంజురపెంట, కొటాల, గుండ్లపల్లి పంచాయతీలలో పర్యటించి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానికంగా గల ఆలయాలలో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమెతో రాజంపేట తెలుగుదేశం పార్టీ ఎంపీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం కలిసి ప్రస్తుత రాజకీయాలపై చర్చించుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక లక్ష్మీదేవమ్మ అభిమానులు, కార్యకర్తలు వారిని సాదరంగా ఆహ్వానించి వమీ నాయకత్వం అవసరమని కోరారు. ఆమె వెంట సీనియర్ తెదేపా నాయకుడు నందిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

## దొంగ ఓట్లతో అధికారులు బలవుతున్నారు

కడప వైద్యవిభాగం, జనవరి 22, ప్రభాతవార్త



ఏపీలో మళ్లీ వైసీపీ అధికారంలోకి రావాలని ఇష్టాను సారంగా దొంగ ఓట్లు ఎక్కిస్తున్నారని ఇందులో అధికారులు బలవుతున్నారని తెదేపా కడప నియోజకవర్గ మాజీ ఇన్‌ఛార్జి అమీర్‌బాబు, సీనియర్ నాయకులు ఆలంఖాన్‌పల్లె లక్ష్మిరెడ్డి, మజీ సింగల్ విండో ప్రెసిడెంట్ మన్‌మోహన్‌రెడ్డి, అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసులు అన్నారు. సోమవారం నగరంలోని 2వ గాంధీ బొమ్మ వద్ద నుంచి ఏడురోడ్ల వరకు బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహిం చారు. అనంతరం వారు మాట్లాడుతూ తెదేపా ప్రభుత్వం అధికారంలో వస్తేనే రాష్ట్రం అభివృద్ధి జరుగుతుందని చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను వివరించారు. వైకాపా అరాచక పాలన పట్ల ప్రజలు అన్నీ గమనిస్తున్నారని ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసి దొంగ ఓట్లు, మోసాలు చేసినా తెదేపా గెలుపును ఆపలేరని పేర్కొన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## 25న దర్గాలో 185వ గంధోత్సవం

కడప వైద్యవిభాగం, జనవరి 22, ప్రభాతవార్త

రవీంద్రనగర్ హుజురా మసీదు వద్ద వెలసిన ఆస్థాన ఏ హజరత్ సయ్యద్ షా గౌస్ , శర్మద్ ఖాద్రి (ఆర్ఎ) స్వామి గారి 185వ గంధోత్సవం జనవరి నెల 25వ తేదీ గంధం, 26న ఉరుసు నిర్వహించబడునని దర్గా పీఠాధిపతి సయ్యద్ షా ఇలియాస్ బాషా ఖాద్రి తెలిపారు.

## రామరాజ్యం కోసం టీడీపీని ఆదరించండి

- దాసిరిపల్లి జయచంద్రారెడ్డి

తంబళ్లపల్లె, జనవరి 22, ప్రభాతవార్త



నేడు రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతోందని రామరాజ్యం కోసం తెదేపాను ఆదరించాలని తెదేపా నాయకుడు దాసిరిపల్లి జయ చంద్రారెడ్డి పిలుపు నిచ్చారు. సోమవారం తంబళ్లపల్లె మండలం జుంజురపెంట పంచాయతీ బురుజుపల్లిలో నూతన రామాలయ నిర్మాణానికి జయచంద్రారెడ్డితో పాటు రాజంపేట టీడీపీ పార్లమెంటు అభ్యర్థి సుగవాసి బాల సుబ్రమణ్యం, జనసేన తంబళ్లపల్లె ఇన్‌ఛార్జి సాయినాత్‌లు భూమిపూజ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో అయోధ్యలో శ్రీరాముని ప్రాణప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా ప్రతి హిందువు అలనాటి శ్రీరామరాజ్యం కోరుకోవాలని తెలిపారు. కష్టాల కడలి నుంచి ప్రజలు బయట పడాలంటే తెదేపా, జనసేన పార్టీలు అధికారంలోకి రాకతప్పదన్నారు. అనంతరం ఆర్ఎన్ తాండా పంచాయతీ ఎద్దులవారికోటలో స్థానిక ప్రజలు, మహిళలు మంగళహారతులు, ప్రత్యేక వాయిద్యాలతో ఇరువురు నాయకులకు ఘన స్వాగతంతఒఎ బ్రహ్మరథం పట్టారు. ప్రతి ఒక్కరూ ప్రశాంత వాతావరణంలో జీవించాలంటే తెదేపాను ఆదరించి చంద్రబాబునాయుడును సీఎం చేయాలని ఎమ్మెల్యేగా జయచంద్రారెడ్డి, ఎంపీగా సుగవాసి సుబ్రమణ్యంను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని హర్షధ్వానాల మధ్య ప్రజలు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొండారెడ్డి, మాధవరెడ్డి, రాజారెడ్డి, చల్లపల్లి వేణుగోపాల్‌రెడ్డి, మార్క్రిరి ఆంజనేయరెడ్డి, మంత్రి గిరిధర్‌రెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి, నర్సింహారెడ్డి, మాజీ సర్పంచ్ మస్తాన్‌రెడ్డి, చిటికి శివారెడ్డి, పట్టం హరీష్ రాయల్, అరుణ్‌రాయల్, చరణ్ రాయల్, ప్రభాకర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, ఎర్రంరెడ్డిలు పాల్గొన్నారు.


## పాఠశాలకు మంచినీరు వితరణ

రైల్వేకోడూరు రూరల్, జనవరి 22 ప్రభాతవార్త



రైల్వేకోడూరు పట్టణంలోని హెచ్ ఎంఎం హైస్కూల్ నందు 1994వ పదో తరగతి బ్యాచ్ 2 లక్షలు విలువ చేసే మంచినీటి సౌకర్య యంత్రాన్ని సోమవారం అంజిరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల కరస్పాండెంట్ కెఎం దేవసుందరం, హెచ్ఎం వెంకటరమణ పాల్గొన్న సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఇదే పాఠశాలలో చదువుతున్న పూర్వపు విద్యార్థులు తమవంతు సహకారంగా పాఠశాలకు మంచి నీటి సౌకర్యాన్ని కల్పించడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని అన్నారు. భవిష్యత్తులో ఇదేవిధంగా గతంలో జరిగిన పూర్వపు విద్యార్థుల సమ్మేళనంలో పాఠశాల అభివృద్ధికి కృషి చేశారని తమవంతు సాయంగా పాఠశాలను అభివృద్ధి చేయడం మనస్ఫూర్తిగా వారందరికి అభినందనలను తెలియజేస్తున్నట్లు కరసా ్పండెంట్ దేవసుందరం పేర్కొన్నారు. కార్యక్రమంలో గంగాధర్‌రెడ్డి, నరేంద్ర, లక్ష్మీ, హసీన, గాయత్రి, సుబ్రమణ్యం, సుబ్బయ్య, పాఠశాల అధ్యాపక బృందం శ్రీదేవి, విజయభారతి, శివ, నవీన్, కళ్యాణ్‌వర్మ, కృష్ణ, జగదీష్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## పూజల్లో పాల్గొన్న పంతగాని



రైల్వేకోడూరు రూరల్, జనవరి 22 ప్రభాతవార్త

అయోద్యలో జరిగిన శ్రీరామ మందిర ప్రాణప్రతిష్ఠలో భాగంగా రైల్వేకోడూరు తెలుగుదేశంపార్టీకి చెందిన పంతగాని నరసింహప్రసాద్, రాష్ట్ర తెలుగు యువత నాయకులు బొక్కసం సునీల్, సూర్యప్రకాష్‌నాయుడు తదితరులు ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముఖ్యంగా అయోద్య రామాలయం ఏర్పడిన సందర్భంలో ఈ పూజల్లో పాల్గొనడం పూర్వజన్మ సుకృతమని నియోజకవర్గ ప్రజలు చల్లంగా ఉండాలని పంతగాని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు.

## పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

రామాపురం, జనవరి 22, ప్రభాతవార్త



మండలంలోని విద్యాశాఖ కార్యాలయంలో పోలీసు స్టేషన్‌లో సోమవారం పీఆర్‌టీయూ 2024 క్యాలెండర్‌ను ఎంఈఓలు రామకృష్ణుడు జయచంద్ర, ఎస్సై ఎస్ఐ బి.ఎల్.ప్రసాద్‌రెడ్డి చేతుల మీదుగా పీఆర్‌టీయూ క్యాలెండరును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పిచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శి రామచంద్ర, జిల్లా బాధ్యులు ఆంజనేయులు, రమేష్‌రెడ్డి, కుమార స్వామి, రాణి కుమారి, మనోహర్ పాల్గొన్నారు.

### న్యాయమైన స్పందన ఫిర్యాదులు సత్వరం పరిష్కరించాలి : ఎస్‌పి

రాయచోటి, జనవరి 22, ప్రభాత వార్త :

అన్నమయ్య జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదులను న్యాయపరంగా ఉంటే సత్వరం పోలీసు అధికారులు పరిష్కరించాలని జిల్లా ఎస్పీ కృష్ణారావు పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ నిర్వహించిన స్పందనకు జిల్లా నలుమూలల నుంచి 43 ఫిర్యాదు అందాయి. స్పందన కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులపై సకాలంలో స్పందించి చట్ట ప్రకారం పరిష్కారం చూపాలని ఆయా అర్జీలకు ప్రాధాన్యత ఇచ్చి నిర్ణీత సమయంలోగా విచారించి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు. స్పందన కార్యక్రమానికి హాజరైన ఫిర్యాదు దారులను వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.

# అంగన్‌వాడీల కార్యకర్తల సమస్యలు పరిష్కరించండి

## సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్ నాయకులు రాస్తారోకో

మదనపల్లె, జనవరి 22 ప్రభాతవార్త :




అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలంటూ సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ కార్యకర్తల పట్ల ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ సోమవారం పట్టణంలో రాస్తారోకో, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, సిపిఐ సాంబశివ, క్రిష్ణప్ప, కాంగ్రెస్‌పార్టీ రామక్రిష్ణారెడ్డిలు మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలను పరిష్కరించకపోతే ప్రభుత్వానికి పతనం తప్పదన్నారు. అంగన్‌వాడీలపై నిర్బంధాన్ని నిరసిస్తూ వామపక్షాల ఆధ్వర్యంలో రాస్తారోకోను చేయడం జరిగిందన్నారు. మహిళా శక్తికి మించినది మరొకటి లేదని తెలిపారు. సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. మహిళల పట్ల పోలీసులు దురుసుగా వ్యవహరించడాన్ని చట్టవిరుద్ధమని ఆగ్రహించారు. ప్రభుత్వం స్పందించి తక్షణం అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈకార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి హరిశర్మ, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, రఘునాథ్, దేవా, తిరుమల, మస్తాన్, జయరామ్, రమణ, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యలు పరిష్కరించండి

## స్పందనాలో ఆర్డీఓకు వినతి

మదనపల్లె, జనవరి 22 ప్రభాతవార్త :



ప్రజాసమస్యలు పరిష్కరించాలంటూ పలువురు సోమవారం సబ్‌కలెక్టరేట్‌లో జరిగిన స్పందనాలో ఆర్డీఓ ఎంఎస్.మురళికి విన్నవించుకొన్నారు. మాలమహానాడు రాష్ట్రవ్యవస్థాపకులు యమలాసుదర్శనం ఆధ్వర్యంలో కలికిరిలో నెలకొన్న సమస్యలను ఆర్డీఓకు విన్నవించారు. వారితో పాటు తంబళ్లపల్లె, మదనపల్లె, పీలేరు నియోజకవర్గాల్లోని వివిధ మండలాలకు చెందిన ప్రజలు ప్రజాసమస్యలను విలపించారు. ముఖ్యంగా పట్టాదారు పాసుపుస్తకాలు, పెన్షన్లు, రోడ్లు, భూ సమస్యలపై స్పందనాలో విన్నవించారు. అనంతరం ఆర్డీఓ మాట్లాడుతూ ప్రజలు సమస్యలు విన్నవించేటప్పుడు ఆధారాలతో కూడిన సమస్యలను విన్నవించాలన్నారు. సమస్యను బట్టి ఆయా శాఖ అధికారుల ద్వారా పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రతి సోమవారం సబ్‌కలెక్టరేట్ కార్యాలయంలో జరిగే స్పందనాకు డివిజన్ స్థాయి అధికారులు హాజరు కావాలని కోరారు.

# గుర్రంకొండలో ఆకట్టుకొన్న చిన్నారుల వేషధారనలు

గుర్రంకొండ, జనవరి 22, ప్రభాతవార్త



అయోధ్య రామమందిరంలో బాలరాముని విగ్రహ ప్రతిష్టకు మద్దతుగా సోమవారం గుర్రంకొండలో విధ్యార్థి, విధ్యార్థినుల వేషధారనలు ప్రత్యేక ఆకర్షనగా నిలిచింది. గుర్రంకొండలోని ప్రైవేటు పాఠశాలల విధ్యార్థుల రాముని వేషంలో కొందరు, లక్ష్మణుడు వేషధారనలో కొందరు, సీత వేషధారనలో కొందరు, హనుమంతుని వేషధారనలో కొందరులతో, రాముని వేషధారనలతో గుర్రంకొండ మారుమ్రోగింది. ఎంపిడిఓ కార్యాలయం నుండీ స్థానికులు, విధ్యార్థులతో రోడ్లు కిక్కిరిశాయి. బస్టాండులో అందరు కలిసి అయోధ్య రాముని జెండాలతో, రాముని స్మరించుకొంటూ రోడ్లు కిక్కిరిశాయి. కొంత మంది భక్తులు అన్నధాన కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాలలోనే కాకుండా ప్రతి మారుమూల పల్లెల్లో సైతం ద్వీపాలుతోపాటు, అక్షింతలు వేసుకొని బాలరాముడిని స్మరించుకొంటూ పూజలు చేసుకొన్నారు.కార్యక్రమంలో అన్నిపార్టీల నాయకులు, మండల అధికారులు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు గోల్డెన్ వ్యాలీ కళాశాలలో సంక్రాంతి సంబరాలు

కురబలకోట, జనవరి 22 ప్రభాతవార్త :

అంగళ్ళు సమీపంలోని గోల్డెన్ వ్యాలీ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం విద్యార్థినులకు ముగ్గులు పోటీలు నిర్వహించబడునని ప్రతిభ కనపరచిన విద్యార్థులకు, మహిళలకు విప్రో కంపెనీ వారిచే బహుమతులు ఇవ్వబడునని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. గెలుపొందిన వారికి మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. కావున గోల్డెన్‌వ్యాలీ విద్యార్థులు సాంప్రదాయ వస్త్రదారణలతో రావాల్సిందిగా ఆయన కోరారు.

# శ్రీరాముని జెండాను ముద్దాడిన వానరం

## జై శ్రీరామ్ అంటూ రామభక్తులు

రామసముద్రం, జనవరి 21 ప్రభాతవార్త :



రామసముద్రం మండలంలోని బాలరాముని విగ్రహప్రతిష్ట సందర్భంగా ప్రతి ఇంటిముందూ శ్రీరాముని జెండాలను ప్రతిష్ఠించారు. అయితే సోమవారం ఉదయం ఎక్కడ నుంచి వచ్చిందో తెలియదు ఓ వానరం వచ్చిరాగానే రామాలయంపై రాముని జెండాను చూసి దగ్గరకు వచ్చింది. అటు, ఇటూ చూసింది. ఎవరైనా చూస్తున్నారేమో అనుకొంది. వెంటనే రాముని జెండాను పట్టుకొని తీరికగా నమస్కారం ఒకటి చేసి ఎర్రటి జెండాను ముద్దాడింది. ఇది గమనించిన ప్రభాతవార్త కెమరాలో బంధించి వాట్సప్‌లో హాల్ చెల్ చేస్తోంది. ఆ వానరం అలా చేస్తుంటే గ్రామంలోని రామ భక్తులు జై..శ్రీరామ్..జైజై శ్రీరామ్ అంటూ నినాదాలు చేయడంతో వానరం భయపడి పారిపోయింది. దీంతో శ్రీరామునికి నమ్మకమైన భక్తుడు ఎవరంటే హనుమంతుడే అన్న వాదనను నిజం చేసిందని పలువురు చెప్పుకోవడం విశేషం.

# పేకాట ఆడుతున్న 20మంది అరెస్టు

మదనపల్లెక్రైం, జనవరి 22 ప్రభాతవార్త :



మదనపల్లె రూరల్ మండలం కొత్తపల్లె హంద్రీ-నీవా కాలువ సమీపంలోని జూదం ఆడుగూ పరారైన నిందితులను ద్విచక్ర వాహనాల నెంబర్ల ఆదారంగా గుర్తించి 20 మందిని అరెస్టు చేసినట్లు డిఎస్‌పి కేశప్ప తెలిపారు. సోమవారం తాలూకా పోలీస్‌స్టేషన్‌లో నిందితుల అరెస్టు వివరాలిలావున్నాయి. స్థానిక హంద్రీ-నీవా కాలువ వద్ద జూదం ఆడుతున్నట్లు సమాచారం మేరకు సిఐ శేఖర్, పోలీస్ సిబ్బందితో వెళ్ళి దాడులు నిర్వహించారు. వారు వాహనాలు వదలి పరారయ్యారను. వాహనాలను సీజ్ చేసి వాటి ఆదారంగా నిందితులను గుర్తించి రూ.80,400 స్వాధీనం చేసుకొని అరెస్టు చేసినట్లు తెలిపారు. సిఐ శేఖర్, ఎస్ఐ సుధాకర్, రవికుమార్‌లను డిఎస్‌పి అభినందించారు.

# మంత్రి రామచంద్రారెడ్డిని కలిసిన ఎంపీపీ

పీలేరు, జనవరి 22 ప్రభాతవార్తః



భూగర్భ అటవీశాఖమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని సోమవారం కలికిరి మండల ఎంపీపీ వేంపల్లె నూర్జహాన్ వేంపల్లె బావాజీ తన కుటుంబ సమేతంగా మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కలికిరి మండల రాజకీయ పరిణామాలపై చర్చించారు. అనంతరం మండలం అభివద్ధికి సహకరించాలని కోరారు.

# గుండ్లూరులో వికసిత్ భారత్ సంకల్పయాత్ర విజయవంతం

కలికిరి, జనవరి 21, ప్రభాతవార్త:



మండలంలోని గుండ్లూరు పంచాయతీలో స్థానిక సర్పంచ్ సైఫుల్లా అధ్యక్షతన జరిగిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర విజయవంతమైంది. ఈ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ మంగళవాయిద్యాలతో జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గంగయ్య కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంత ప్రజలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి విపులంగా వివరించారు. మేడికుర్తి వైద్యసిబ్బంది కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై స్టాల్స్ ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి అధిక సంఖ్యలో మహిళలు హాజరు కావడంతో కార్యక్రమం విజయవంతమైంది. అద్దెవారిపల్లె పంచాయతీలో స్థానిక సర్పంచ్ గంగయ్య అధ్యక్షతన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కలికిరి మండలం వైసీపీ కన్వీనర్ రమేష్‌కుమార్‌రెడ్డి, గుండ్లూరు పంచాయతీ సర్పంచ్ సైఫుల్లా, ఈవోఆర్డీ పరశురాం, పంచాయతీ కార్యదర్శి రెడ్డిప్రసాద్, వైద్యసిబ్బంది, డ్వాక్రా మహిళలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సారాయి విక్రేత అరెస్ట్

కలికిరి, జనవరి 21, ప్రభాతవార్త:



కలికిరి టౌన్, నగిరిపల్లి క్రాస్ వద్ద కాపురముండే కోలా నాగులును కలికిరి-పీలేరు రోడ్డులో తోపుకాడ హరిజనవాడ సమీపాన సోమవారం ఉదయం నాటు సారాయి విక్రయిస్తుండడంతో వాయల్పాడు సీఐ సురేష్‌కుమార్ ఆదేశాల మేరకు అరెస్టు చేసి అతని వద్ద నుంచి 17 లీటర్లు నాటు సారాయి స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఏఎస్సై మధుసూదనాచారి తెలిపారు. ఆయన వివరాల మేరకు తన సిబ్బంది అందిన సమాచారం మేరకు దాడులు నిర్వహించి అతన్ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందన్నారు. ఈ దాడుల్లో హెడ్ కానిస్టేబుల్ రాజేంద్ర, మధన్‌మోహన్‌రెడ్డి, కానిస్టేబుల్ జిలానీలు పాల్గొన్నారు.

# బికొత్తకోటలో అంతా సీతారామమయం

బి.కొత్తకోట, జనవరి 22, ప్రభాతవార్త:

బి.కొత్తకోట నగర పంచాయతీలో సోమవారం అయోధ్యలో శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని పురస్కరించుకొని పెద్దఎత్తున ఆలయాల్లో పూజా కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. బి.కొత్త నగరంలోని పోకనాటి వీధిలో వెలసిన శ్రీరాములు గుడిలో ఉదయం నుంచి వేలాదిగా మహిళలు, రామభక్తులు శ్రీరామచంద్రునికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, దూపదీప నైవేద్యాలు, మంగళహారతులు నిర్వహించారు. అనంతరం శ్రీరాముడు, సీత, లక్ష్మణ, ఆంజనేయ విగ్రహాలను పుష్పపల్లకిలో ఉంచి మహిళలు కలశాలతో ముందు నడవగా పెద్ద ఎత్తున బి.కొత్తకోట పురవీధులలో మంగళవాయిద్యాలు, బాజాభజంత్రీలు, రామభజనలు, చెక్కభజనలు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో శ్రీరామ నామ జపంతో మారుమోగింది. ప్రత్యేక అలంకరణతో అన్నదానకార్యక్రమాలు చేపట్టడం విశేషం.

# కురవంకలో వైభవంగా శ్రీరాముని విగ్రహ ఊరేగింపు

మదనపల్లె, జనవరి 22 ప్రభాతవార్త :



మదనపల్లె రూరల్ మండలం కురవంకలో సర్పంచ్ పసుపులేటి చలపతి ఆధ్వర్యంలో శ్రీరాముని విగ్రహ ఊరేగింపు వైభవంగా జరిగింది. సర్పంచ్ కుటుంబసమేతంగా రామాలయంలో పూజలు నిర్వహించి శ్రీరాముని చిత్రపటంతో గ్రామంలో ట్రాక్టర్ చే పెద్దఎత్తున ఊరేగింపు చేశారు. ఊరేగింపు ముందు చెక్కలభజనలు, కోలాటాలు, బళ్ళారిడ్రమ్స్‌తో కురవంకలో వైభవంగా అయోధ్యరాముని పూజలు జరిగాయి. ప్రతి ఇంటా కర్పూర హారతులు పట్టి మహిళలు పూజలు చేశారు. పూజల్లో పాల్గొన్న భక్తులకు సర్పంచ్ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలు అందజేశారు. సర్పంచ్ తనయుడు శశికుమార్, మాజీ సర్పంచ్ పార్వతమ్మలు పాల్గొన్నారు. పంచాయితీలోని రామాలయం నుంచి గ్రామమంతా ర్యాలీ జరిగింది. బ్రాహ్మణుల అసోసియేషన్ నాయకులు ర్యాలీలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.కార్యక్రమంలో నాయకులు జబ్బల శ్రీనివాసులు, ఆంజినేయకుమార్, బిల్డర్ బోయపాటి మురళి, పునిత్, నారాయణ, రైల్వే రమణ, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నాటుసారా స్థావరాలపై దాడులు


మదనపల్లెక్రైం, జనవరి 22 ప్రభాతవార్త :



మదనపల్లె రూరల్ మండలం పాలెంకొండ వద్ద సారాతయారీ స్థావరాలపై సోమవారం పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడులు డిఎస్‌పి కేశప్ప ఆధ్వర్యంలో నిర్వహించారు. పాలెంకొండ సమీపంలోని సిటిఎం చెరువుకట్టకింద వాగులో పెద్ద కుటీర పరిశ్రమలా నడుపుతున్న నాటుసారా తయారీ చేస్తున్న డంపును గుర్తించి ఐదువేల లీటర్లు ఊట, వెయ్యికిలోల నల్లబెల్లం, 500లీటర్ల సారాసీజ్ చేశారు. ఈ దాడుల్లో సిఐలు శేఖర్, వల్లిబాష, ఎస్ఐలు సుధాకర్,రవికుమార్, స్పెషల్ బ్రాంచ్ తాలూకా పోలీసులు ప్రభాకర్ దనాడులు చేపట్టి భారీ స్థాయిలో నాటుసారా ధ్వంసం చేశారు. నిందితుడు రవి పరార్ కావడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని డిఎస్‌పి తెలిపారు.

# శ్రీరాముని ఆలయాల్లో పూజలు, అన్నదానాలు

ములకలచెరువు, జనవరి 22 ప్రభాతవార్త :



మండలంలోని శ్రీరాముని ఆలయాల్లో సోమవారం ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఆయోధ్యలో బాలరాముని విగ్రహ ప్రతిష్ట సందర్భంగా గ్రామాల్లో వెలసిన ఆలయాల్లో స్వాముల వారిని ప్రత్యేకంగా అలంకరించి గ్రామాల్లో ఊరేగించారు. జై శ్రీరామ్ అందూ నినాదాలతో దేవాలయాలు మారుమోగాయి. అయోధ్య రామ మందిరం ప్రారంభం సందర్భంగా శ్రీ శారద స్కూల్ విద్యార్థులు శ్రీరామ్ పేరు ఆకారంలో కూర్చోవడం ఆకట్టుకొంది.

# రామనామంతో మారుమోగిన రామసముద్రం



రామసముద్రం, జనవరి 22 ప్రభాతవార్త :

అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రతిష్టాపన దినోత్సవం సందర్భంగా మండల కేంద్రం, గ్రామాల్లోనూ రామనామంతో పులకించాయి. ఊరు, వాడ శ్రీరామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామాయాలు లేనిచట్ల శ్రీసీతారామ లక్ష్మణ ఆంజినేయస్వామి చిత్రపటాలు ఏర్పాటు చేసి భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించారు. లక్ష్మీజనార్ధనస్వామి ఆలయ ప్రాంగణంలో రాములవారికి అగ్నిహోమాలు, కళ్యాణోత్సవం, అర్చకులు ఘనంగా నిర్వహించారు. భజనలు, కోలాటాలు, జానపద నృత్యాలతో పల్లెల్లో ఎక్కడ చూసినా కోలాహలం కనిపించింది. అర్చకులు పార్థసారధిబటర్, కులశేఖర్‌క బటర్, అనీల్‌స్వామి, మల్లికార్జునస్వామి, శ్రీనివాసులు, స్వామిపూజా కార్యక్రమాలు నిర్వహించారు. అంతకుముందు ఉదయం 6గంటలకు నగర సంకీర్తనతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. హోమం, భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు.కార్యక్రమంలో పురప్రముఖులు దేవతి జానకిరామయ్య, ఉమాశంకర్‌శాస్త్రీం, మాకం వెంకటేష్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బి.రామచంద్ర, యువజన సంఘం నాయకులు, వాల్మీకిసంఘం నాయకులు టి.రామూర్తి, ఆదినారాయణ పాల్గొన్నారు.

# బాబుతోనే ప్రజలకు సంక్షేమం సాధ్యం

## కుడుం శ్రీనివాసులు

పెద్దతిప్పసముద్రం, జనవరి 22 ప్రభాతవార్త:



చంద్రబాబుతోనే ప్రజలకు సంక్షేమ పథకాలు వచ్చి అభివృద్ధి సాధ్యం అవుతుందని నియోజకవర్గ పోల్ కోఆర్డినేటర్ కుడుం శ్రీనివాసులు తెలిపారు. బి.కొత్తకోటలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో సోమవారం ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో ఎలాంటి పథకాలు అర్హులకు అందకపోగా రాష్ట్రం అభివృద్దిలనో 10ఏళ్ళు వెనక్కి వెళ్లిపోయిందని తెలిపారు. ఐదేళ్ళకాలంలో ఆదాయం పెరిగిందా, సంక్షేమ పథకాలు అందలేదన్నారు. సంక్రాంతి,క్రిస్మస్, రంజాన్ తోపాలు అసలు అందలేదన్నారు. కరెంటు చార్జీలు పెంపు, ఆర్టీసి చార్జీలు పెంపు వంటివి చేశారన్నారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని హామీ ఇచ్చి నిరుద్యోగులను నిండా ముంచాయన్నారు. బతకలేక పక్క రాష్ట్రాలకు వలస పోయి జీవనం సాగిస్తున్నారని తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే టిడిపిని ఆదరించాలని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో టిడిపిని గెలిపించి చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.కొత్తకట క్లస్టర్ ఇన్‌చార్జ్ కనకంటి ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి ఎండి మస్తాన్, హుసేన్‌ఖాన్, సురేంద్ర, ప్రకాస్, ఆలేటిపల్లె శ్రీనాథ్, రాజా చాకువ, దేవుడు, నాగరాజు, సూరి, గోపి, బాలాజి, నాసిర్, ఇమామ్‌సాబ్, మగ్గాగల శివారాజ్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయం-1 ఆకస్మిక తనిఖీ

## జిల్లా నోడల్ అధికారి డాక్టర్ దయాసాగర్

పీలేరు, జనవరి 22 ప్రభాతవార్తః



అన్నమయ్య జిల్లాలో గత నెలరోజులుగా పంపిణీ చేస్తున్న డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య శ్రీ హెల్త్‌కార్డుల పంపిణీ పర్యవేక్షణ నిమిత్తం జిల్లా నోడల్ అధికారిగా డాక్టర్ దయాసాగర్ సోమవారం పట్టణంలోని సచివాలయం-1 లో ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అర్హులైన కుటుంబాలకు ఆరోగ్యశ్రీ హెల్త్‌కార్డులు గ్రామ సచివాలయ వలంటీర్లు ద్వారా ఇంటింటికి వెళ్లి ఈకేవైసీ చేసి అందచేస్తున్నామని తెలిపారు. సచివాలయం-1 పరిధిలోని వలంటీర్లు, ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎమ్, సీహెచ్‌ఓలతో సమీక్ష నిర్వహించారు. వారి యాప్‌లను పరిశీలించారు. ఇప్పుడు కొత్తగా వచ్చిన స్మార్టు హెల్త్‌కార్డు క్యూ ఆర్ కోడ్‌తో ఉందని ,ఐడి నెంబరు కూడా ఉందన్నారు. ఇప్పుడు రూ.25లక్షలు వరకు 3257 వ్యాధులకు చికిత్స పొందవచ్చునన్నారు. ఎంపీడీఓలతో సంబంధించిన వైద్యాధికారులు సమన్వయం చేసుకుని వీలైనంత త్వరగా కార్డులు పంపిణీ చేయాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో అన్నమయ్య జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ లోకవర్దన్, తలపుల పీహెచ్‌సీ వైద్యులు చంద్రశేఖర్‌నాయక్, హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ,కుసుమ, రవినాయక్, రవి, ఆయేషా, ఏఎన్ఎమ్, ఆశకార్యకర్తలు, వలంటీర్లు పాల్గొన్నారు.

# డాక్టర్లపై దాడులను ఖండించిన ఐఏఎం

పీలేరు, జనవరి 22 ప్రభాతవార్తః



నేటి సమాజంలో డాక్టర్లపైన ప్రజలు దాడులు చేస్తున్నారని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. సోమవారం స్థానిక ప్రయివేటు ఆసుపత్రిలో డాక్టర్లు, పోలీసులు, పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో సీఐ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఆసుపత్రుల్లో సీసీ కెమరాలు, ఆడియో రికార్డింగులు ఏర్పాటుచేసుకోవాలన్నారు. ఏవైనా సంఘటనలు జరిగితే సీసీ కెమరాలు ద్వారా ఆడియో రికార్డులు ద్వారా పూర్వాపరాలను పరిశీలించవచ్చున్నారు. డాక్టర్ రాజా సాహెబ్ మాట్లాడుతూ ప్రభుత్వాసుపత్రిలో 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండి వైద్యసేవలు అందించడం జరుగుతున్నదన్నారు. ఆసుపత్రులపైన, డాక్టర్లపైన రోగులు కానీ, వారి బందువులు కానీ, దాడులు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ప్రాణాలను కాపాడేందుకు డాక్టర్లు పనిచేయడం జరుగుతుందన్నారు. ఇటీవల కాలంలో పీలేరులో పలు ఆసుపత్రలలో దాడులను గుర్తుచేసుకుని డాక్టర్లు ఆవేదన వ్యక్తం చేవారు. డాక్టర్లపై దాడిచేస్తే చట్టపరంగా నాన్‌బెయిల్ కేసులు నమోదుచేయటం జరుగుతుందని తెలిపారు. ఈసమావేశంలో ప్రెసిడెంట్ డాక్టర్ చంద్రశేఖర్, కార్యదర్శి డాక్టర్ పవన్‌కుమార్, కోశాధికారి డాక్టర్ ఈశ్వరసురేంద్ర, ప్రభుత్వ ప్రయివేటు ఆసుపత్రులలో పనిచేస్తున్న వైద్యులు పాల్గొన్నారు.

# నూతన ఎస్సైగా రామకష్ణారెడ్డి బాధ్యతలు స్వీకరణ

కలకడ, జనవరి 22 ప్రభాతవార్తః



నూతన ఎస్సైగా రామకష్ణారెడ్డి ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. సుండుపల్లెలో ఎస్సైగా పనిచేస్తూ ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్సై తిప్పేస్వామి రాయచోటి ఎస్పీ కార్యాలయంలో రిపోర్టు చేయనున్నట్లు తెలిపారు. బాధ్యతలు చేపట్టిన నూతన ఎస్సై మాట్లాడుతూ శాంతి భద్రతలకు ట్రాఫిక్ నియంత్రణకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపారు.

# మానవత్వం చాటుకున్న బీజేపీ నేత

వేంపల్లె, జనవరి 22, ప్రభాతవార్త ః



వేంపల్లె పట్టణంలోని కడపరోడ్డులో సోమవారం ఉదయం కాలికి గాయమై ఉన్న గోవును చూసిన బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి ప్రసాద్ గమనించారు. స్థానిక పశువైద్యాధికారి డాక్టర్ రాజారామ్‌ను పిలిపించి గోవుకు అవసరమైన వైద్యం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. వారు మాట్లాడుతూ మూగజీవాలను కాపాడడం మానవుని ప్రధాన లక్ష్యంగా ఆలోచించాలన్నారు.కార్యక్రమంలో పంచాయతీ ఈవో సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

# విక్టరి పాఠశాలలో విద్యార్థుల కోలాటం

రైల్వేకోడూరు రూరల్, జనవరి 22 ప్రభాతవార్త



రైల్వేకోడూరు పట్టణంలోని విక్టరి పాఠశాల హై స్కూల్ నందు అయోధ్య రామాలయం ప్రాణ ప్రతిష్ఠ పట్ల హైస్కూల్ అధినేతలు నరసింహారెడ్డి, రామక్రిష్ణారెడ్డిలు ప్రత్యేక కార్యక్రమాలను పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కోలాటం, శ్రీరామ చిత్రపటం ఊరేగింపు కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మహ్మద్‌బాషా, పాఠశాల సిబ్బంది రాము, లక్ష్మీకర్, మల్లికార్జున, శ్రీనివాసులు, వాణి, శ్రీదేవి, చిన్నయ్య, బాలాజి పాల్గొన్నారు.

# పీలేరుఎస్ఈబీ సీఐగా శ్యామ్ ప్రసాద్

పీలేరు, జనవరి 22 ప్రభాతవార్త

పీలేరు స్పెషల్ ఎన్‌ఫోర్సుమెంటు బ్యూరో సీఐగా శ్యామ్‌ప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న సీఐ గురుప్రసాద్ బదిలీపై సత్యసాయి జిల్లా ధర్మవరంకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో కర్నూలు జిల్లా కొడుమూరుకు చెందిన శ్యామ్ ప్రసాద్ బదిలీపై వచ్చి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా ఎస్ఈబీ సీఐ మాట్లాడుతూ సారా రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు.

# గ్రామ గ్రామాన రామమయం

బ్రహ్మంగారిమఠం , జనవరి22 (ప్రభాతవార్త ):



అయోధ్యలో బాలరాముని ప్రాణప్రతిష్ట సందర్భంగా గ్రామ గ్రామాన రామమయం చేశారు. మండలంలో 5 రోడ్ల కూడలి నందు భక్తుల కోసం ప్రాణ ప్రతిష్ట తిలకించేందుకు భారీ స్క్రీన్‌ను ఏర్పాటు చేశారు. మండలంలోని సోమిరెడ్డిపల్లె, చౌదరివారిపల్లె , కొత్తూరు, పాతూరు , బ్రహ్మంగారి ఆలయం ముందు, ఇంకా మండలంలోని అన్ని గ్రామాలలో రామునికి పూజలు నిర్వహించి పానకం, వడపప్పు పంచిపెట్టారు. అనేక చోట్ల పండుగ వాతావరణం తలపించేలా కోలాటాలతో కార్యక్రమాలు నిర్వహించారు.రామాలయాల వద్ద అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటుచేశారు.

# శ్రీరామ నామ స్మరణతో మారుమోగిన ఆలయాలు

పెండ్లిమర్రి, జనవరి 21, ప్రభాతవార్త:

మండలంలో సోమవారం శ్రీరాముని నామస్మరణతో మారుమోగింది. మండలంలోని రామాలయంలో దీపోత్సవాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోలాటం, అన్నదాన కార్యక్రమం పలు సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. అయోధ్యలో శ్రీ బాలరాముని విగ్రహ ప్రతిష్ట సందర్భంగా ఈ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. అనేక మంది భక్తులు పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి తరించారు.

# శ్రీసీతారామలక్ష్మణ ఉత్సవమూర్తుల నగరోత్సవం

పీలేరు, జనవరి 22 ప్రభాతవార్తః



యావత్ హిందువులు సుమారు 500 సంవత్సరాలు నాటి కలను సాకారం చేసుకుంటున్న వేళ అయోధ్యనగరిలో బాలరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా సోమవారం ఉదయం నుంచి పీలేరు పట్టణమంతా జైశ్రీరామ్ నామస్మరణతో మార్మోగింది. కాషాయ వర్ణంతో నిండిపోయింది. ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శ్రీసీతారాముల నగర సంకీర్తన రెడ్డి అండ్ రెడ్డి కాలనీలోని శ్రీవినాయకస్వామి ఆలయం నుంచి కోటపల్లె కూడలి,నాలుగురోడ్ల కూడలి, ఆర్టీసీ బస్టాండు, అజంతామిట్ట, కన్యకాపరమేశ్వరి దేవస్థానం గాంధీరోడ్డు, బ్రాహ్మణవీధి శివాలయం, సదుం రోడ్డులోని రామాలయం వరకు జరిగింది. నగర సంకీర్తనలో కోలాటం చెక్క భజనలు, రామలక్ష్మణులు ఆంజినేయస్వామి వారి వేషదారణ ప్రదర్శనలు పలువురిని ఆకర్షించాయి. జోర్‌సే బోలే ప్యార్‌సే బోలో జై శ్రీరామ్, నినాదాలతో పట్టణం హోరెత్తింది. పీలేరు శ్రీవరసిద్ధి వినాయక వడ్రంగి అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలిలో తెల్లవారి నుంచి భక్తులకు అసౌకర్యం కలగకుండా బెల్లం పానకం, నీటిని సరఫరా చేశారు. మధ్యాహ్నం నుంచి సుమారు 5వేల మందికి పైగా అన్న ప్రసాదాలు పంపిణీ చేశారు. అయోధ్యలో బాలరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని డిజిటల్ స్క్రీన్ నందు ప్రత్యక్ష ప్రసారాన్ని అందించారు. పై కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు శశిధర్‌రెడ్డి, మల్లికార్జున గుప్తా, బాలసుబ్రమణ్యం, కౌశిక్, రామ్‌చరణ్, వెంటకరమణారెడ్డి, జయ, శ్రీరాములు, శ్రీవరసిద్ధి వినాయక వడ్రంగి అసోసియేషన్ సభ్యులు , పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జైశ్రీరామ్ అంటూ పట్టణమంతా మారుమోగింది.

# మహిళలు స్వయం ఉపాధితో రాణించాలి

పులివెందుల, జనవరి 22, ప్రభాతవార్త ః



మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా రాణించాలని పులివెందుల మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి అన్నారు. పులివెందులలో స్వయం సహాయ సంఘాల సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పేపర్‌ప్లేట్ల తయారీ కేంద్రాన్ని సోమవారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం స్వయం సహాయ సంఘాల మహిళలను అన్నివిధాలా అభివృద్ధి చేసేందుకు పలు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోందన్నారు. ప్రభుత్వం అందించే ఈ అవకాశాన్ని సద్వినియోగంచేసుకోవాలని వారు కోరారు.

# ఘనంగా అభయాంజనేయస్వామి వార్షికోత్సవ వేడుకలు

పులివెందుల రూరల్, జనవరి 22, ప్రభాతవార్త ః



పులివెందుల పట్టణంలోని కదిరిరోడ్డులో వెలసిన శ్రీఅభయాంజనేయస్వామి ఐదో వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఆలయ వ్యవస్థాపకుడు షరీఫ్, ఉభయదాతల ఆధ్వర్యంలో ఉదయం స్వామివారికి మేల్కొలుపు సేవ అనంతరం అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక అలంకరణలో భక్తులకు అభయాంజనేయస్వామి దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా షరీఫ మాట్లాడుతూ ఉభయదాతల సహాయ సహకారాలతో కొన్ని సంవత్సరాలుగా వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని, అదే విధంగా నేడు కూడా భారతావని మొత్తం రామమందిరం ప్రాణప్రతిష్ఠతో పులకిస్తుండగా అంతటి మహత్తరమైన రోజైన నేడు ఆంజనేయస్వామి వార్షికోత్సవ వేడుకలు నిర్వహించడం శుభ పరిణామంగా భావిస్తున్నామన్నారు.అధిక సంఖ్యలో హాజరైన భక్తజనానికి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.కార్యక్రమంలో అభయాంజనేయస్వామి కమిటి సభ్యులు, ఉభయదారులు పాల్గొన్నారు.

# వెంకటాపురంలో శ్రీరాముడి శోభాయాత్ర

పులివెందుల టౌన్, జనవరి 22, ప్రభాతవార్త ః

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాపురంలో శ్రీరా ముడి శోభాయాత్ర సోమవారం వైభవంగా నిర్వహించారు. 500 సంవత్సరాలుగా భారతీయుల కోరిక అయిన అయోధ్యలో రామమందిరం నిర్మాణం నెరవేరిన వేళ ఇక్కడి వెంకటాపురంలో సింగిల్‌విండో ప్రెసిడెంట్ ఆంజనేయులునాయుడు, మున్సిపల్ కోఆప్షన్ మెంబరు దాసరి చంద్రమౌలిల ఆధ్వర్యంలో ఘనంగా శ్రీరాముడి శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహేంద్రనాయుడు, వెంకటసాయి నాయుడు, రమేష్‌నాయుడు, ఉపేంద్రనాయుడు, పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీసీతారామ విగ్రహప్రతిష్ట

రాజుపాళెం,జనవరి22,ప్రభాతవార్త.



మండల పరిదిలోని పొట్టిపాడు గ్రామంలో సోమవారం నూతన నిర్మించి రామాలయం, శ్రీసీతారామ విగ్రహప్రతిష్ట వైభవంగా జరిగినది. దాతల సహకారంతో ఇటీవల నూతనంగా నిర్మించిన రామాలయంను ఎంతో ఘనంగా అయోధ్యలో శ్రీరామమందిరం, శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ట రోజుననే ఇక్కడ జరుపుకోవటం ఎంతో విశేషంగా ప్రజలు భక్తి శ్రద్దలతో రామాలయ ప్రతిష్ట,ధ్వజ స్తంభం ప్రతిష్ట,శ్రీసీతారామలక్ష్మణ విగ్రహ ప్రతిష్ట శ్రీరామనామ జపంతో వైభంగా కార్యక్రమంను జరుపుకొన్నారు.మూడు రోజులుగా వేదపండితులు ఆగమశాస్త్రం ప్రకారం అనేక ప్రతిష్ట,పూజా కార్యక్రమాలతో ప్రత్యేకక పూజలు నిర్వహించి సోమవారం మధ్యాహ్నం 12 గంటల 20 నిముషములకు కలశ,ధ్వజస్తంభం,విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంను నిర్వహించారు.ఆలయప్రతిష్ట కార్యక్రమం మూడు రోజులు భజనలు,కీర్తనలు,ఊరేగింపు గ్రామోత్సవం ఘనంగా నిర్వహించారు.భక్తులకు అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు.ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే రాచమల్లు శిప్రసాదరెడ్డి,సర్పంచ్ ముక్కమల్ల లక్ష్మీదేవి,మాజీ ఎంపిపి.ప్రభాకరరెడ్డి, పొట్టులక్ష్మీరెడ్డి,శివశంకరరెడ్డి, నరశింహ్మారెడ్డి, హరిచంద్రారెడ్డి,బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి, కోనేటి సునంద,యస్ఐలు తులసినాగప్రసాద్,కృష్ణంరాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.

